# కలకాని కథ

రచన: "జ్యోత్స్న"

సూర్యుడు గగనమార్గమున కొండల వెనక్కి పోతున్నాడు. జనంతో అతనితో పోటీపడుతూ అటూ ఇటూ తిరుగుచున్నారు.

వంకర తిరిగివున్న చక్రాలతో రేపో మాపో అన్నట్లున్న బండిని, తన దారిద్ర్యమువలె అమ్ముడుపోక నిలిచియున్న వేరుశెనగకాయలను తిట్టుకొంటున్నాడు రంగడు.

అమ్మా ఐస్‌క్రీమ్ కావాలే. అమ్మ కొంగు పట్టుకొని లాగుతూ పాప మారాం చేస్తుంది. ఆ పాపను చూడగనే రంగడికి తన కూతురు గుర్తుకు వచ్చింది. తర్వాత సినిమా రీలు లాగా జారిగాడు, నూరిగాడు కళ్ళల్లో తిరిగారు. వాళ్ళకు తాను రోజుకు సరైనా తిండికూడ పెట్టడం లేదు. తనైనా ఏం చేస్తాడు. దినంఅంతా కష్టపడి అమ్మితే వచ్చే డబ్బులు ఏమూలకు సరిపోతాయి. నిన్నటినుండి చిన్నవానికి జ్వరం. ఈరోజు తొందరగా పిల్లాడ్ని డాక్టరుకు చూపెడుదాం అంది. ప్రొద్దునుంచి సగం కాయలు కూడా అమ్ముడుపోలేదు. రంగడు విచారంగా ముందుకు కదిలాడు.

తన ముందు నిలబడ్డ మనిషిని చూడగనే రంగడు గజగజ వణికిపోయాడు. అతడు చెయ్యిని తప్పుకు పట్టుకుపోయే పోలీసువాడు కాదు. చేసిన పాపానికి పట్టుకెళ్ళే యమభటుడు కాదు. అతడు వడ్డీలు వసూలుచేసే మార్వాడి.

రంగడు అతన్ని చూడనట్లుగా ముందుకు కదిలాడు.

ఏంరా కళ్లు నెత్తికెక్కినాయా? ఎదురుగానున్న మనిషిని చూసి కూడా చూడనటు పోతున్నావు. అలవాటుపడిన తన కఠోర స్వరంతో పలికాడు మార్వాడీ.

నువ్వా దొర. నేను నూళ్ళేదు మంసిగా వున్నావా యాడ్కి పోతున్నావు. ప్రళయానికి ముందు క్రమ్ముకొనే నల్లమబ్బుల్లా మార్వాడీ కళ్ళల్లో ఎఱ్ఱజీరలు కమ్ముతున్నాయి.

ఏంరా నా క్షేమసమాచారాలు అడుగుతున్నావా వినయంగా మాట్లాడి తప్పించుకొందామనుకొంటున్నావా? ఈరోజు నిన్ను విడిచేదిలేదు. మార్వాడీ గొంతు స్థాయి పెరిగింది.

ఈ వింతను చూద్దామని ఒక్కొక్కరు అక్కడ గుమిగూడారు. గుంపును చూడగానే మార్వాడీ రంగడిని వదిలేసి ప్రక్కనాయనతో చూడండి బాబు ఏడు మూడు సంవత్సరాల నుంచి నా కివ్వవలసిన డబ్బును ఇవ్వకుండా తిరుగుతున్నాడు. ఏదో కష్టాలున్నాయి వ్యాపారం చేసుకొంటాడు అని పైసలు ఇచ్చాను. ఈ బండి కొని జల్సా చేసున్నాడు. గాని పైసలుఇస్తులేదు, అని ప్రక్కనాయనతో ఫిర్యాదు చేశాడు.

ఇతను నన్ను కష్టాల్లో ఆదుకొన్న మాట నిజమే కాని వట్టిగమాత్రం గాదు. రెట్టింపు వడ్డీతో ఇచ్చాడు. అసలు చెల్లించేశాను. వడ్డీ ఇవ్వవలసి వుంది. అదికూడా ఇచ్చేవాడినే. ఈ పదిరోజులనుండి బేరం మంచిగలేక ఇంట్లో పిల్లలకు మంచిగ వుండక, ఇవ్వటానికి వీలులేకపోయింది. అని రంగడుకూడా ఆ మధ్యవర్తితోనే మొరపెట్టుకున్నాడు.

ఎంత ఇవ్వాలయ్యా ఇతను నీకు మధ్యవర్తి మార్వాడీని అడిగాడు.

ఇరవై రూపాయలు.

ఇరవై రూపాయలే కదనయ్యా అన్నాడు మధ్యవర్తి

అవును. నీవు ఇరవైలే అంటావు. అలా ఇరవై, ఇరవైలు వసూలు చేయంది మా బ్రతుకులు ఎట్లా వెళ్తాయి.

మర్వాడీ మధ్యవర్తిపై తిరగబడటంతో మధ్యవర్తి మెల్లగా జారుకొన్నాడు.

రంగా నీవు పైసలు ఇవ్వాలి. ఈ బండి కదలాలి బండిని పట్టుకొని నిలబడ్డాడు.

పిట్టను కొట్టు పొట్టను నింప అనే మావాళ్ళ దగ్గర ఇరవై రూపాయిలు ఇప్పుడు రమ్మంటె ఎట్లు వస్తాయి బాబు కొన్ని రోజులలో ఎట్లయినా మీ బాకీ తీర్చస్తాను. కళ్ల నీళ్ళతో వేడుకొన్నాడు రంగడు.

ఇలాంటివాళ్ళ కన్నీళ్ళలో గడ్డకట్టిన ఆ మార్వాడీ వాళ్ళ హృదయాలు అంతతొందరగా ఎలా కరుగుతుంది?

మంచివాడులా వున్నాడు ఇవ్వాల్టికి వదిలేయి. తర్వాత ఇస్తానంటున్నాడుకదా అన్నారు ఎవరో గుంపులోనుంచి.

మంచివాడేనయ్యా నేను ఒప్పుకొంటాను. మంచివాడని ఇలా వదిలేసుకొంటూపోతే మా వ్యాపారం ఎట్లు సాగేది. రంగా రాత్రి మీ ఇంటికి వస్తాను. ఈలోపల ఎక్కడ్నుంచి అయినా సంపాదించి తెచ్చిఇచ్చావా సరి

---

మాటలు: ఆచార్య ఆత్రేయ, సంగీతం: విశ్వనాద్, కెమెరా: సెల్వరాజ్, కూర్పు: మార్తాండ్, ఆర్ట్: జి. వి. సుబ్బారావు, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: కె. ఎల్. ఎన్. శాస్త్రి, సహాయదర్శకులు: కోదండరామిరెడ్డి, మురారి.

దర్శకత్వం: పి.మధుసూధనరావు, నిర్మాత: దగ్గుపాటి భాస్కరరావు, విడుదల: అన్నపూర్ణ.

లేకపోతే ఇంట్లో సామాను వేలం వేయించవలసివస్తుంది. జాగ్రత్త అని చెప్పి మార్వాడీ వెళ్ళిపోయాడు.

ఇంతటితో ఆగిపోయినందుకు రంగడు సంతోషిస్తూ, రాత్రి గురించి ఆలోచిస్తూ బండి కదిపాడు.

లైటు స్తంభం క్రింద నిలబడి మొదట్నుంచి గమనిస్తున్న ఒకవ్యక్తి భారంగా నిట్టూర్చి ముందుకు కదిలాడు.

♦ ♦ ♦

ఆ రోజు రాత్రి రంగడు భారంగా ఇల్లు చేరాడు.

ఏంది అట్లావున్నావు. ప్రశ్నించింది అతని భార్య సీత.

ఎట్లా వున్నాను మంచిగనే వున్నానుకదా. పిల్లలు నిద్రపోయారా అన్నాడు లోపలికి తొంగిచూస్తూ.

ఆ నిద్రపోయారు. ఆకలి ఆకలి అంటూ నీళ్లు తాగి పడుకొన్నారు, పిల్లల్ని చూస్తుంటే నాకడుపు తరుక్కుపోతుంది. వాపోయింది సీత.

చంటోనికి జ్వరం ఎట్లా వుంది?

అట్లనేవుంది.

మార్వాడీవాడు ఇవాళ బజార్లో నిలవేసాడు. అన్నాడు రంగడు.

ఆమె నిర్లిప్తంగా అతని దిక్కు చూసుంది.

ఈ రాత్రి ఇంటికి వచ్చి డబ్బు లియ్యకపోతే సామానులు ఎత్తుకపోతానన్నాడు.

ఎత్తుకపోవటానికి ఏముంది పో ఇంట్లో. రెండుసిల్వరు బొచ్చెలు తప్ప అని ఆమె భర్త కోసం వేరుగా వుంచిన గంజి తీసుకవచ్చి ఇచ్చింది.

ఇది తాగి ఒక కునుకతే వాడొచ్చిపోయింతర్వాత ఎట్లాగు నిద్రపట్టదు. అతడు తాగి నిశ్శబ్దంగా గిన్నెను ఆమెకు అందించాడు.

టక టక తలుపు శబ్దమైంది.

అదిగో వాడు వచ్చినట్లున్నాడు. నేను తలుపుతీస్తాలే అని వెళ్ళి తలుపు తీసింది.

ఏడేళ్ళ పిల్ల నల్లబడిపోయిన బిందె చేతులలో పట్టుకొని నిలబడివుంది.

ఏం పాప ఏం కావాలి?

మా అమ్మేమో ఈ బిందెను మీ ఇంట్లో వుంచమంది.

ఎందుకు?

మరేమో మార్వాడీవాడు ఈ రాత్రికి ఇంటికి వస్తానన్నాడట అందుకు అంది పాప.

ఆ మాటకు నిర్లిప్తంగా ఒకసారి నవ్వి మా ఇంటికి కూడా వస్తానన్నాడట అని చెప్పు. అనిచెప్పి ఆ పాపను పంపించేసి తలుపేసింది.

కొంచెంసేపు నిశ్శబ్దం తాళవించింది.

నిశ్శబ్దాన్ని చీలుస్తూ తలుపు శబ్దమైంది. ఈసారి రంగడు పోయి తలుపు తీసాడు.

ఎదురుగా మార్వాడీ ప్రత్యక్షమైనాడు

ఏం రంగా పైసలు సంపాదించావా?

లేదు బాబు ఎంత ప్రయత్నించినా కాని పైసలు దొరకలేదు. రెండు రోజులు గడువియ్యండి బాబు ఇచ్చేస్తాను.

ఇపుడు లేంది అప్పుడు ఎలావస్తాయి. చేతిలో టార్చిలైటు గదిలోపలికి వేస్తూ అన్నాడు.

మీరు తీసుకొని పోదామన్నా మా ఇంట్లో వస్తువులేమీ లేవండి. రెండురోజులు గడువిస్తే ఎట్లానోఅట్లచేసి మీ డబ్బు మీ కిచ్చేస్తాము అంది సీత.

మార్వాడీ తన టార్చిని సీతమీదకు త్రిప్పాడు.

ఏం లేకపోవటం ఏంది. ఇంత మంచి మంగళసూత్రముండగా.

మార్వాడీ! అంతసేపు రంగనిలో దాక్కున్న ఆత్మాభిమానం తలయెత్తింది.

♦ ♦ ♦

ఏమండీ లేవండి. ఏంది మార్వాడీ అని కలవరిస్తున్నారు అంది పార్వతి భర్తను లేపుతూ.

త్రుళ్ళిపడిలేచిన సుబ్బారావు భార్యనుచూసి చిన్నగా నవ్వాడు.

ఏంలేదు పారూ నిన్న సాయంత్రం ఆఫీసునుంచి వస్తున్నప్పుడు మార్వాడీకు, వేరుశెనగకాయలు అమ్మేవానికి డబ్బు ఇమ్మని నిలబెట్టాడు. రాత్రిలోగా ఇవ్వకపోతే ఇంట్లో సామాను వేలం వేస్తానన్నాడు. అది ఆలోచించుకొంటూ పడుకొంటె దాని విషయంగా కలవచ్చింది అన్నాడు ఒళ్లు విరుచుకుంటూ.

అ దుకనేనండి నేను చెప్పేది పడుకునేటప్పుడు భగవద్గీత చదువుకొని పడుకోమంటాను. ఇలాంటి పిచ్చిపిచ్చి ఆలోచనలు పెట్టుకొంటె పిచ్చి పిచ్చి కలలు వస్తాయి అంది పార్వతి.

కాదు పారూ ఇది పిచ్చి కల కాదు. పచ్చి యదార్థకథ. మనప్రాంతంలో చాలమంది ఒకసారికాకపోతే ఒకసారి అయినా ఈ మార్వాడి దురాక్రమణానికి లోను అవుతున్నారు. అప్పు ఇచ్చినంతమాత్రాన ఇష్టమొచ్చినంత వడ్డీలు గుంజటానికి ప్రయత్నిస్తారా అవసరానికి ఏమీ చెయ్యలేక వీళ్లు లొంగిపోతుంటే ఇంకా అధిగమిస్తున్నారు. ఇకముందైనా ఈ మార్వాడీవాళ్ల పోరు లేకుండ చెయ్యాలి. ఈ కలనే నేను ఇపుడు కథగా వ్రాస్తాను. ఒక్కళ్ళయినా ఈ కథను చదివి తమ హృదయాన్ని మెత్తపరచుకొంటె ఋణగ్రస్తుడు వీధిన పడవలసిన అవసరంలేదు. అని మంచంమీదనుంచి లేవగానే పెన్ను, కాగితాలు ముందువేసుకొని కూర్చుంటున్న భర్తను చూచి విస్తుపోయింది పూర్ పార్వతి.

Edited and Published by A.N. Raghavachar,No. 6-B. Murugesamudali Street, Madras 1
**Printed by R. Bakthavachalu Bharathamatha Press, No. 39, Anderson St., Madras 1**